నేడు నగర పాలక సంస్థలో 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక ఆవరణలో సోమవారం (21.11.2022) ఉదయం 10.30 నుంచి స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారు మాస్కులు ధరించి, కోవిడ్-19 నిబంధనలను పాటించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి నగరపాలక శాఖాధిపతులు హాజరుకావాలన్నారు. వార్డు సచివాలయల్లోనూ సాయంత్రం 3 నుంచి 5 గంటల మధ్య స్పందన కార్యక్రమం జరుగుతుందని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటుగా నగరపాలక సంస్థ కాల్ సెంటర్ నెంబర్ 08572- 232745, వాట్సప్ నంబర్ 98499 07885 ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు.

అలంకారప్రాయంగా సిడిసిఎంఎస్

- వెలవెలబోతున్న వైనం
- ఆర్‌బికెల రాకతో తగ్గిన లావాదేవీలు

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

ఉమ్మడి జిల్లాల్లో ఉన్న సిడిసిఎంఎస్ బ్రాంచిలు వెలవెలబోతున్నాయి. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఈ కేంద్రాలన్నీ నేడు సందడి లేకుండా పోయాయి. ప్రభుత్వం ఆర్‌బికెలు నిర్వహించడంతో వీటితో పనిలేకుండా పోతోంది. ఇక్కడున్న సిబ్బంది ఖాళీగా ఉండే పరిస్థితులు తలెత్తాయి. వీరిని వ్యవసాయశాఖలోకి మళ్లిస్తే కాస్తయినా ఉపయోగం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సిడిసిఎంఎస్‌లు అంటేనే ఇది వరకు భలే గిరాకీ ఉండేది. ఇందులోనే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు వంటివి అమ్మేవారు. జిల్లా కేంద్రం నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న సింగిల్ విండోలకు ఇవి సరఫరా అయ్యేవి. అక్కడి నుంచి రైతులు కొనుగోలు చేసుకునేవారు. ప్రతిఏటా ఇక్కడ ఐదు కోట్ల వరకు లావాదేవీలు జరిగేవి. అయితే వైసిపి వచ్చాక దీని ప్రాభవం మొత్తం పోయింది. ఇప్పుడు అలంకార ప్రాయంగా మారిపోయింది. సిడిసిఎంఎస్ పరిధిలో నాలుగు బ్రాంచీలు పనిచేస్తున్నాయి. పుంగనూరు, చిత్తూరు, మదనపల్లి, యాదమరి వంటి ప్రాంతాల్లో పనిచేస్తున్నాయి. వీటిల్లో 15 మంది సిబ్బంది పని చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం సిడిసిఎంఎస్‌కు ఓ ఛైర్మెన్‌ను కూడా నియమించింది. వీరిలో కొందరు కాంట్రాక్టు, శాశ్వత ప్రాదిపదికన కూడా పని చేస్తున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిల్లోనే ఎరువులు, విత్తనాలను ప్రభుత్వం రైతులకు అందిస్తోంది. మార్క్‌ఫెడ్ నుంచి కేటాయింపులు కూడా వీటికే జరుగుతున్నాయి. వీటికి పూర్తయిన తరువాత మాత్రమే సిడిసిఎంఎస్ కేంద్రాలకు ఇస్తున్నారు. రైతులకు సొంత గ్రామంలో ఇవన్నీ దొరకుతుండడంతో ఎవరూ సిడిసిఎంఎస్ బ్రాంచీలకు వెళ్లడం లేదు. దీంతో ఈకేంద్రాలన్నీ వెలవెలబోతున్నాయి. కేవలం అలంకార ప్రాయంగా మిగిలిపోయాయి. వీటిల్లో పనిచేస్తున్న సిబ్బందికి పని లేకుండా పోతోంది. ఈ కేంద్రాలను కూడా ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధీనంలోకి మార్చేస్తే బాగుంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఏనుగుల దాడి నుంచి పంటలను కాపాడేలా...

విద్యుత్ కంచెలు, కందకాలు ఏర్పాటు చేస్తున్నాం

డీఎఫ్‌ఓ చైతన్య కుమార్‌రెడ్డి

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లాలో 1.95లక్షల హెక్టార్లలో అటవీ భూములు ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని పలమనేరు, యాదమరి, తవణంపల్లి, కుప్పం ప్రాంతాలు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న గ్రామాల్లో ఏనుగులు వస్తూనే ఉన్నాయి. జిల్లాలోని అటవీప్రాంతాల్లో ఉన్నవి వచ్చినవి వేర్వేరుగా జిల్లాలో సంచరిస్తున్నాయి. గత మూడు సంవత్సరాల్లో 10 ఏనుగులు మరణించగా ఆరుగురు మత్యువాతపడ్డారు. వీరికి పరిహారం అందించాం 3,400 మందికి సంబంధించి పంటనష్టం జరిగింది. పంటనష్టం, ఏనుగుల దాడిలో మృతులకు ఇచ్చే పరిహారం పెంచాలని విజ్ఞప్తులు వస్తున్నాయి. పరిహారం పెంచాలని ప్రభుత్వానికి నివేదించాం. ఏనుగుల దాడి నుంచి పంటలను కాపాడేలా అటవీప్రాంత సరిహద్దుల్లో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. కొన్నిప్రాంతాల్లో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశాం. అలాగే ఏనుగుల అడవిదాటి రాకుండా కందకాలు తవ్వతున్నామని జిల్లా అటవీశాఖాధికారి చైతన్య కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జిల్లాలో అడవుల పరిస్థితి ఏనుగుల దాడులపై మాట్లాడారు.

ప్రజాశక్తి : జిల్లా అడవుల విస్తీర్ణం ఎంత ఉంది?

డిఎఫ్ఒ: చిత్తూరు జిల్లాలో మొత్తం అడవులు 29శాతం మేర విస్తరించి 1.95లక్షల హెక్టర్లలో ఉన్నాయి. ఈ అడువులు శేషాచలం అడువులకు అనుసంధానంగా ఉంటున్నాయి.

ప్రజాశక్తి : ఎలిఫెంట్ జోన్ అంటే ఏమిటి.. విస్తీర్ణం ఎంత?

డిఎఫ్ఒ: జిల్లాలోని 1.95లక్షల హెక్టర్ల అటవీప్రాంతంలో 353 చదరపు కిలోమీటర్లు కౌండిన్య రాయల్ ఎలిఫెంట్‌జోన్‌ను ఏర్పాటుచేసి ఏనుగుల సంరక్షణ జిల్లాలో సుమారు మూడు నియోజకవర్గాల్లో ప్రధానంగా నిత్యం ఏనుగులు సంచరిస్తూ పంట పొలాల కోసం రావడం రైతులకు ఇబ్బందికరంగా మారుతోంది. కుప్పం, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాలలో ప్రస్తుతం అనధికారిక లెక్కల ప్రకారం భారీ ఎత్తున ఏనుగులున్నట్లు అటవీశాఖ అధికారులు అంచన వేశాం. ఆహారం, నీటికోసం పంటపొల్లోకి వస్తున్న ఏనుగుల నుంచి పంటను కాపాడుకోవడం కోసం రైతులు ఏనుగులను అడవిలోకి తరిమే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి సంధ్బల్లో ఏనుగుల దాడిలో మరణాలు చోటు చేసుకుంటున్నాయి.

ప్రజాశక్తి: ఏనుగుల దాడిలో ఎంత మంది మరణించారు. పంట నష్టం ఎంత అందిస్తున్నారు?

డిఎఫ్ఒ: ఏనుగుల దాడిలో మూడు సంవత్సరాల లెక్కల ప్రకారం ఆరుగురు మృతిచెందారు. వీరి నష్టపరిహారం చెల్లించడం జరిగింది. పంట నష్టం, ఏనుగుల దాడిలో మృతిచెందిన వారికి నష్టపరిహారం పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఇచ్చే పరిహారం చెల్లించేలా ఏనుగుల దాడిలో మరణించిన వారికి కేంద్ర ప్రభుత్వం ఆర్థికసాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. మూడేళ్ల కాలంలో 3,400ప్రాంతాల్లో పంటనష్టం చోటు చేసుకున్నట్లు అటవీశాఖ వద్ద సమాచారం ఉంది.

ప్రజాశక్తి : ఏనుగుల దాడి నుంచి పంటపొలాలను కాపాడేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

పంట పొల్లాల్లో సంచరిస్తున్న ఏనుగుల గుంపు

డిఎఫ్ఒ: ఏనుగులు అటవీ ప్రాంతం నుంచి బయటకు రాకుండా కాంటూరు కందకాలు తవ్వడం, ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ వేయడం జరుగుతున్నది. ఇప్పటివరకు 70 కిలోమీటర్లకు పైగా సోలార్ ఫెన్సింగ్ వేయగా మరో 60 కిలోమీటర్లు తవ్వడం జరిగింది. ప్రజలను భయాందోళన నుంచి బయటపడేసేందుకు ప్రభుత్వం తగుచర్యలు చేపడుతోంది. అటవీశాఖ ఆధ్వర్యంలో ట్రాకర్లను ఉపయోగించి పంటపొలాల వైపు వచ్చిన ఏనుగులను తిరిగి అటవీ ప్రాంతాల్లోకి ట్రాప్ చేయడం నిరంతరంగా జరిగే ప్రక్రియ. మొదట టపాకాయలు పేల్చి బయటకు పంపే ప్రక్రియతో పాటు ట్రాకర్లతో దారి మళ్ళించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంది. క్యాంప్ ద్వారా సుమారు 78కిలోమీటర్ల మేరకు అటవీ ప్రాంతంలో ఏనుగులు వచ్చి కదలికలు గుర్తించే అవకాశముంది.

ప్రజాశక్తి: ఏనుగులు దాడి చేయకుండా ఎలాంటి పంటలను సాగుచేయాలి?

డిఎఫ్ఒ: పట్టుపురుగుల పంటపై ఏనుగులు దాడిచేసే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. ఈ మేరకు పట్టుపరిశ్రమ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. పట్టుపురుగుల పంటను సాగుచేయాలని ఏనుగులు దాడులు అధికంగా ఉన్న ప్రాంతాల్లోని రైతులను ప్రొత్సహించడం జరుగుతోంది.

నేరపరిశోధనలో మొబైల్ నెట్వర్క్‌ది కీలకపాత్ర

అడిషనల్ ఎస్పీ జగదీష్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నేరపరిశోధనలో మొబైల్ నెట్వర్క్ కీలపాత్ర పోషిస్తుందని ఆడిషనల్ ఎస్పీ జగదీష్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ అతిథి గృహంలో పోలీస్ మొబైల్ నెట్వర్క్ అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఒక కేసు విషయంలో ఫ్రంట్ ఎండ్‌లో ఉండే పోలీసులను బ్యాక్ ఎండ్ నుంచి నేరస్తుల టవర్ లొకేషన్స్, వారి కాల్‌రికార్డింగ్స్, ఐపి అడ్రస్ ద్వారా నేరస్తులు వాడే ఫోన్‌నంబర్స్ తెలుసుకోడానికి వీరు సహాయ పడతారని తెలిపారు. ఎప్పటికప్పుడు పోలీసులకు ముద్దాయిల వివరాలు తెలియజేస్తూ నేర పరిశోధనలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నోడల్ ఆఫీసర్స్ టెక్నికల్ పోలీసు వారి సందేహాలను సైతం క్లారిఫై చేస్తూ ఎంతో చురుకుగా పాల్గొన్నారు. ఎల్లప్పుడు పోలీసు వారికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ వారిని ఇంతలా అభినందించిన ఇచ్చిన చిత్తూరు జిల్లా పోలీసు వారికి కతజ్ఞతలు తెలిపారు. గుడిపాల ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, టెక్నికల్ టీం ఇంచార్జ్ దేవా, టెక్నికల్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ దాడులు చేస్తే తిప్పికొడతాం

స్పీకర్ వ్యవస్థకే మాయని మచ్చ : తమ్మినేని సీతారాం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఒక బాధ్యత గల స్పీకర్‌గా ఉంటూ ప్రతిపక్ష నాయకుడిపైన దాడి చేస్తాం, అటాక్ చేస్తాం, దౌర్జన్యం చేస్తామని చెప్పి వైసిపి నాయకులతోపాటు స్పీకర్ కూడా పత్రికా సమావేశంలో చెప్పడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ తమ్మినేని సీతారాం ఒక బాధ్యత కలిగిన శాసన వ్యవస్థలో కీలక పాత్రలో ఉన్న స్పీకర్ వ్యవస్థకి మాయని మచ్చ అన్నారు. భారతదేశ రాజకీయ చరిత్రలో ఇంత దిగజారుడు స్పీకర్ ఎక్కడ లేడని అన్నారు. కర్నూలు జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటనకు విశేషస్పందన చూసి జనం, ఇక తిరగబడతారని తెలుసుకుని వైసీపీ నాయకులు మతిభ్రమించి ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు పైన దాడి చేస్తామని వైసిపి నాయకులు బరితెగించి మాట్లాడటం! ఐదు నిమిషాల కళ్ళు మూసుకుంటే రౌడీయిజం చూపిస్తానని చెప్పడం వాళ్ళ దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. సమావేశంలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, కష్ణమూర్తి, మురుగ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

నైటింగేల్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత

పద్మజ మునస్వామికి సన్మానం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: 2020 సంవత్సరానికి నైటింగేల్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ పద్మజ మునస్వామిని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాల గౌడ ఘనంగా సన్మానించారు. స్థానిక ఉదయ్ ఇంటర్నేషనల్ హోటల్‌లో సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న సదస్సు సందర్భంగా ఆమె సేవలను గుర్తించి గోపాల్ గౌడ సన్మానించారు. పద్మజ వైద్యరంగంలో నర్సింగ్ సేవల విషయంలో అద్భుతమైన ప్రతిభను కనబరిచారని, ట్రైబల్ ఏరియాలలో కషి చేశారన్నారు. ఇప్పటికే వైద్యసంబంధమైన నాలుగు గ్రంథాలను రచించారని, క్యాన్సర్ కారక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారని, 170మందికి అవగాహన కల్పించి అవయవ దానానికి స్విమ్స్ ఆసుపత్రికి ఆమోదం ఇప్పించారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కందారపు మురళి, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు, వివిధ ట్రేడ్ యూనియన్ల నేతలు, పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పంట పొలాలపై ఆగని గజదాడులు

ఏడు ఎకరాల్లో వరి, టమోటా పంట నష్టం

ట్రాకర్స్ అడవిలోకి మళ్లిస్తున్నా.. గ్రామాల్లోకి వచ్చేస్తున్న ఏనుగులు

ఏనుగులు తొక్కినాశనం చేసిన వరిపంట

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు రూరల్ మండలంలోని పెంగరగుంట, వడ్డూరు, మొసలి మడుగు గ్రామాల్లో శనివారం రాత్రి ఏనుగుల గుంపు సుమారు ఏడు ఎకరాల పంట పొలాలను తొక్కి నాశనం చేశాయి. కోత దశకు వచ్చిన వరి, టమోటా పంటలతోపాటు పశు గ్రాసంను ధ్వంసం చేశాయి. గత వారం రోజులుగా అటవీ ప్రాంతానికి సమీప గ్రామాల్లో సాయంత్రం ఏడు గంటల నుంచే పంట పొలాల్లోకి ప్రవేశించి పంటలను తిని ధ్వంసం చేస్తున్నాయి. వీటిని తరిమేందుకు అటవీశాఖ అధికారులు ట్రాకర్స్ పెట్టినప్పటికీ ఏనుగులు వారిని ముప్పుతిప్పలు పెట్టి గ్రామాల్లోకి వచ్చేస్తున్నాయి. కష్టపడి పండించిన పంటలను ఏనుగుల భారి నుంచి ఎలా కాపాడుకోవాలో తెలీక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ ఏనుగుల గుంపు ఇటీవల టేకుమంద, కీరమంద, మొగిలి, మొగిలేరుపల్లి, గాండ్లపల్లి గ్రామాల్లో తిరుగుతూ పంటను తొక్కినాశనం చేయడంతో అటవీశాఖ అధికారులు వాటిని దారి మళ్లించారు. అయితే గత రెండు రోజులుగా గుంపులుగా సంచరిస్తూ మళ్లీ పొలాలపై పడ్డాయి. తాము అప్పులు చేసి కష్టపడి పండించిన పంటలను కోతదశలో ఏనుగులు నాశనం చేస్తున్నాయని ఇకనైనా అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

ప్రాజెక్టు సమస్యలపై పోరు

- అంగన్వాడీ మహాసభలో తీర్మానం
- నూతన కమిటీ ఎన్నిక

షకీల ప్రధాన కార్యదర్శి | **లలిత** అధ్యక్షురాలు | **పంచవర్ణ** కోశాధికారి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులో గత కొన్ని నెలలుగా కూరగాయలు, గ్యాస్ బిల్లులో చెల్లించలేదని తక్షణం చెల్లించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాలని 10వ జిల్లా మహాసభ తీర్మానం చేయడం జరిగింది. శని, ఆదివారం రెండు రోజులపాటు జరిగిన సభలు విజయవంతం అయ్యాయి. ఈ సభలో సిఐటియు జిల్లా అధ్యక్షకార్యదర్శి వాడ గంగరాజు, పి.చైతన్యలు మాట్లాడుతూ మెనూ కోసం నెలరోజులు ముందుగా అడ్వాన్సుగా పేమెంట్ చేయాల్సి ఉందని దీన్ని అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు. నెలల తరబడి పోపుసామాన్లు బిల్లులు కూడా చెల్లించకుంటే విద్యార్థులకు ఎలా పౌష్టికాహారం అందిస్తారని ప్రశ్నించారు. బిల్లుల చెల్లించకుండానే రుచికరమైన వంటలు పెట్టాలని ఐసిడిఎస్ అధికారులు వేధిస్తున్నారని విమర్శించారు. బిల్లులు ఇవ్వకుండా విద్యార్థులకు పోషకాహారం ఇవ్వాలని లేకుంటే మెమోలిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా సంబంధం లేని మహిళా వాలంటరీ పోలీసులు, సెంటర్‌లో విజిట్ చేస్తూ వేధిస్తున్నారన్నారు. కుప్పంలో అధికారులు వర్కర్లపై కక్ష్య సాధింపులకు పాల్పడడం మానుకోవాలని డిమాండ్ చేసింది. అంగన్వాడీ సెంటర్‌లకు అద్దెలు సక్రంగా చెల్లించుకుంటే ఇంటి యజమానులు ఖాళీ చేయమంటున్నారని ప్రభుత్వం సొంత బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాల నుండి అనేకమందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేదని తక్షణ ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై ప్రతి ప్రాజెక్టు లోను డిసెంబర్ నుండి దశల వారీగా పోరాటాలు నిర్వహించాలని తీర్మానం చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలు కెపి.లలిత, ప్రధాన కార్యదర్శి షకీల, కోశాధికారి పంచవర్ణ, ఉపాధ్యాక్షులు సుజని, పద్మ, శ్యామల, కార్యదర్శులుగా పద్మ, కల్పన, జమునలతో పాటు 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

డిజిటెల్ లైబ్రరీలపై అవగాహన పెంచుతాం

అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతాం

గ్రంథాలయ వారోత్సవ ముగింపు సభలో జెడ్పి ఛైర్మెన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రప్రభుత్వం గ్రంథాలయల ఆధునీకరణ కోసం నిధులు మంజురు చేస్తోందని డిజిటెల్ లైబ్రరీలపై అవగాహన కల్పించడంతో పాటు పాఠకులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గ్రంథాలయ ఛైర్మెన్ మధుబాల అధ్యక్షతన గ్రంథాలయల వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా పరిషత్ ఛైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు పాల్గొని ప్రసంగిస్తూ జగనన్న విద్యకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారని విద్యార్థుల తల్లుల సంక్షేమం కోసం అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను ప్రవేశపెట్టాలని తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించడానికి గ్రంథాలయాలను ఏర్పాటు చేశారని 55వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు వారం రోజులపాటు వివిధ రకాలైన సాంస్కతిక పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ మధుబాల లైబ్రేరియన్ శివప్రకాష్, డిప్యూటీ లైబ్రేరియన్ దుర్గాప్రసాద్, సిబ్బంది పూర్ణిమ, లవకుమార్ వివిధ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న జెడ్‌పి ఛైర్మెన్ శ్రీనివాసులు

22న కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ ధర్నా

సమావేశంలో మాట్లాడుతున్న బాబురెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 22న కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు బాబురెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన పిఎఫ్, ఏపీ జిఎల్ఐ, డీఏ అరియర్లు, సరెండర్ లీవులు, మెడికల్ రియింబర్స్మెంట్, రిటైర్డ్ ఉపాధ్యాయుల జిఐఎస్, ఎర్నుడు లీవ్‌ఎన్ కాష్‌మెంట్, తదితర ఆర్థిక సంబంధమైన బకాయిలు సుదీర్ఘకాలంగా పేరుకుపోయాయని అన్నారు. అలాగే పిఆర్‌సి చర్చల సందర్భంగా మార్చి 2022 నాటికి అన్ని బకాయిలను చెల్లించేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. ఇప్పటివరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలు 1826 కోట్లు పైబడి పేరుకుపోయాయి. ఓపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ఎటువంటి ఢోకా లేదని చెబుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. ఒకటో తేదీకి చెల్లించవలసిన జీతాలు కూడా సకాలంలో చెల్లించకపోవడంతో వివాహాలు, ఆసుపత్రుల ఖర్చుల వంటి అత్యవసర సందర్భాలకు పిఎఫ్, ఏపీ జిఎల్ఐ లోన్లు చెల్లించకపోవడంతో ఉద్యోగులు,ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించవలసిన డీఏ అరియర్లకు ఇన్‌కమ్ టాక్స్ చెల్లించినప్పటికీ ఇప్పటివరకు వారిఖాతాలలో ఆ డబ్బులు జమకాలేదని అన్నారు. అంతేకాకుండా సరెండర్ లీవులు, ఇతర ఆర్థికపరమైన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ల వద్ద నిర్వహించే ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.యుటిఎఫ్ రాష్ట్రనాయకులు రఘుపతిరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, జీవి రమణ, నాయకులు సోమశేఖర్ నాయుడు, రాధాకష్ణ, సుధాకర్ నాయుడు, పిఆర్.మునిరత్నం, రెహానా బేగం, ప్రసన్న కుమార్, దక్షిణామూర్తి, కష్ణమూర్తి, మనిగండన్, ఎస్‌పి బాషా, ఎంవి.రమణ, భాస్కర్‌రెడ్డి, ఏకాంబరం, కుప్పరాజు పాల్గొన్నారు.

పెంచిన కూలీ అమలు చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి- నగరి: నగరిలో వేలాదిగా ఉన్న పవర్లూమ్ కార్మికులకు మరమగ్గ యజమానులు కూలీరేట్లు పెంచాలని వివిధ రూపాల్లో ఆందోళనలు చేసినా కూడా న్యాయం జరగడం లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చైతన్య అన్నారు. ఆదివారం నగరిలో సిఐటియు ఆధ్వర్యంలో పవర్లూమ్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ గతంలో పవర్లూమ్ కార్మికులకు మరమగ్గ యజమానులు కూలీరేట్లు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ అమలు పరచకపోవడం దారుణమన్నారు. పెంచిన కూలీరేట్లు అమలు చేయకుంటే ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షలు చేపడతామని హెచ్చరించారు. తిరుపతి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ ఆర్డీఓ నిర్లక్ష్య వైఖరి వల్ల పవర్‌లూమ్ యజమానులు ఉద్దేశపూర్వకంగా అంగీకరించిన కూలీ రేట్లు ఈ రోజు వరకు అమలు చేయకుండా కార్మికులకు అన్యాయం చేశారని విమర్శించారు. కార్మికులు తలపెట్టిన ఆందోళనకు ఆర్డీఓనే పూర్తిబాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఆర్డీఓ కార్మికుల పక్షాన నిలబడి న్యాయం చేస్తారా లేదా యజమానులకు వత్తాసు పలుకుతారో నిర్ణయించుకోవాలని అన్నారు. కార్మికుల పోరాటానికి నగరి ప్రజలు రాజకీయాలకు సంబంధం లేకుండా మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. సంఘ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్, నాయకులు జగదీష్, షణ్ముగం, మురుగేసన్, ఈఎస్.పెరుమాళ్, రమేష్, ఉమాపతి పాల్గొన్నారు.

జిల్లా సీనియర్ వాలీబాల్ జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం చిత్తూరు జిల్లా సీనియర్ వాలీబాల్ స్త్రీ, పురుషుల జట్ల ఎంపిక జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు తులసి రెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సీనియర్ పురుషుల జట్టుకి ఎంపికైన క్రీడాకారులు బి అశోక్, కే మౌనిక భాయ్ పీలేరు, ఎం.భారతి శాంతిపురం, డి.నందిని మరిమాకులపల్లి, పి.లావణ్య తుమిందపాలెం, ఢిల్లీ బోడబండ్ల, పి.సోడేవి తిరుపతిలు ఎంపికయ్యారు. అదనపు క్రీడాకారులుగా సి.సంధ్య తిరుపతి, తేజశ్రీ పుంగనూరు, పి.బోడబండ్ల, డి.సంజన ప్రియా తిరుపతిలు ఎంపికయ్యారు. ప్రస్తుతం జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంతర్ జిల్లాల స్త్రీ, పురుషుల వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మాజీ చిత్తూరు జిల్లా వాలీబాల్ కోచ్ సుదర్శన్ నాయుడు, జిల్లా కోశాధికారి మురారి, క్రీడాకారులు పాల్గొన్నారు.

వజ్రోత్సవాలను విజయవంతం చేద్దాం

- పూర్వ విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు కృష్ణ స్వామి రాజు

ప్రజాశక్తి-కార్వేటినగరం :ఆర్కేఎస్ఆర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ సన్నాహ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కృష్ణస్వామి రాజు మాట్లాడుతూ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా అమృతంగా, ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. 1971-72 నుంచి దాదాపుగా 45 సంవత్సరాల విద్యార్థుల పూర్తి వివరాలు ఉన్నాయని, మిగిలిన సంవత్సరాలు పూర్తి వివరాలు ఉంటే సేకరించాలని సభ్యులను కోరారు. డిసెంబర్ 11వ తేదీన సమావేశం జరుగుతుందన్నారు. అందరూ ఐక్యమత్యంగా ఉంటూ వజ్రోత్సవలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి లోకనాథం మొదలియార్, కార్యవర్గ సభ్యులు హేమాద్రి, రమేష్, రాజగోపాల్, నాగేశ్వరరావు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

ఉచిత మెగా శిబిరం ప్రారంభిస్తున్న మారుతి ఫౌండేషన్ ఎన్.ఆర్.ఐ.నాగరాజు

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: మహతి ఫౌండేషన్, బైరెడ్డిపల్లి ఫౌండేషన్ అధినేత ఎన్ఆర్ఐ నాగరాజు వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం మండలంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బైరెడ్డిపల్లిలో కుప్పం పిఈఎస్ హాస్పిటల్లో విధులు నిర్వహిస్తున్న ప్రముఖ డాక్టర్లచే ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా 137 మంది చికిత్సకు రాగా వారిలో కంటి ఆపరేషన్‌కు 16 మంది ఎంపికైనట్లు గుర్తించారు. అదేవిధంగా మండలంలోని నెల్లిపట్ల గ్రామ సచివాలయం ఆవరణలో ప్రఖ్యాతిగాంచిన పిఎస్ ఆసుపత్రి వైద్య బృందంతో ఈ శిబిరంలో బివి, చక్కెర, గుండె సమస్యలు, థైరాయిడ్, కడుపునొప్పి, వరిబీజము, అప్పంటాక్స్ మొలలు, హెర్నియా, నరములు, గడ్డలు, క్యాన్సర్ గడ్డలు, పైవన్నీ రకాలకు ప్రముఖ వైద్య నిపుణులచే మహతి ఫౌండేషన్ ఛైర్మన్ నాగరాజు గారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నెల్లిపట్ల గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్వహించారు. ఇందులో 25 మంది హాజరు కాగా 36 మంది జనరల్ కంప్లైంట్ హాజరైనట్లు తెలిపారు. వారికి మహతి ఫౌండేషన్ ఛైర్మన్ నాగరాజు సొంత కత్తులతో ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న గిరిజన మహనీయులకు నివాళి

వడిత్య శంకర్ నాయక్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: దేశవ్యాప్తంగా ఆజాది కాఅమత మహోత్సవం జరుపుకుంటున్నామని అందులో భాగంగా స్వాతంత్ర సమరంలో పాల్గొన్న గిరిజన మహనీయులను గుర్తించుకునే విధంగా గిరిజన గౌరవ దినోత్సవ ఉత్సవాలు- 2022 నిర్వహించారు. ఈ సందర్భంగా నేడు నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ఎంఆర్.పల్లి సర్కిల్ నుంచి గిరిజన గౌరవ దినోత్సవ ఉత్సవాలు- 2022 ర్యాలీని ఎస్టీ కమిషన్ సభ్యులు, డిఆర్ఓ శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ అధికారి చెన్నయ్య ప్రారంభించారు. ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆజాది కాఅమత మహోత్సవాలు జరుపుకుంటు న్నామని అన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో పెద్ద ఎత్తున మన రాష్ట్రంలో కార్యక్రమాలు జరుపుతున్నామని అన్నారు. జార్ఖండ్‌కు చెందిన భగవాన్ బిర్సాముండా, సిద్ధూ- కన్హు, మధ్యప్రదేశ్‌కు చెందిన తాంతియా భిల్ మరియు భీమా నాయక్, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన అల్లూరి సీతారామరాజు, మణిపూర్‌కు చెందిన రాణి గైడిన్లియు, ఒడిశాకు చెందిన సహీద్ లక్ష్మణ్ నాయక్ వంటి ఎందరో గిరిజన మహానుభావులు స్వాతంత్రసమరంలో పాల్గొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం మన విధి అన్నారు. డిఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆజాది కాఅమత మహోత్సవంలో భాగంగా దేశ స్వతంత్ర సమరయోధులను స్మరించు కోవాల న్నారు. గిరిజన గౌరవ దినోత్సవ ఉత్సవాలు- 2022 జరుపుకుంటున్న సందర్భంగా స్వాతంత్రసమరంలో పాల్గొన్న గిరిజన మహానుభావులను గుర్తు చేసుకోవాలని అన్నారు. గిరిజన వసతిగహాల అధికారులు కళాశాలల ప్రిన్సిపల్స్ హేమలత ప్రసూన, రత్నప్రభ, జయంతి, ప్రతిభ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు పుస్తక భాండాగారాలు

జెజెసిడిసి చైర్మన్ అమర్నాథ్

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ అమర్నాథ్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - వికోట: విద్యార్థులు గ్రంథాలయాలను పుస్తక భాండాగారాలుగా భావించి సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ అమర్నాథ్ తెలిపారు. వి.కోట శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ఆదివారం ముగిశాయి. వారోత్సవాల చివరి రోజున వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ అమర్నాథ్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గ్రంథాలయాల ప్రాముఖ్యతపై విద్యార్థినులకు వివరించారు. గ్రంథ పఠనాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. పిల్లలు బాగా చదువుకుని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ వి.రఘుపతి మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో లాంటి సూక్తుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

పలమనేరు: స్థానిక పలమనేరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం సాయంత్రం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రచయితలు జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి, తారక రామ, ప్రముఖ కవి వంశీకృష్ణ (ఖమ్మం), కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు, పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్ మాధవ్, చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్త పలమనేరు బాలాజీలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులకు తెలుగు భాష సంస్కృతి పట్ల ఆసక్తి కలిగించడం తల్లిదండ్రుల బాధ్యత అని, సాహిత్యం పట్ల సంస్కృతి పట్ల భాష పట్ల పిల్లలకు చిన్నప్పటినుండి ఆసక్తి కలిగించడానికి విద్యార్థులు తరచూ గ్రంథాలయాలను సందర్శించాలని అన్నారు. తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణ విద్యార్థులకు బాల్యం నుండే ఆసక్తి కలిగించాలని రచయితలు అభిప్రాయపడ్డారు. జిల్లా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో పాల్గొని చిత్రలేఖనంలో బహుమతి పొందిన ఏకే అక్షయ ఐదవ తరగతి విద్యార్థినికి రచయితలు బహుమతి బహూకరించారు. ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి హేమ కుమార్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శంకరరాయలపేట మేనేజర్ కే.యస్. తిరుమలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్ర లేఖనం పోటీలో గెలుపొందిన అక్షయకు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తులసి రెడ్డి

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అక్కదేవతల కండ్రిగలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చివరి అవకాశం ఇవ్వండంటూ.. ముఖ్యమంత్రి జగన్ మరో అవకాశం ఇవ్వండంటూ.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాకు ఒక అవకాశం ఇవ్వండంటూ ప్రజల ముందుకు వస్తున్నారని ఈ మూడు పార్టీలు బిజెపిని నిలదీసి రాష్ట్రానికి ప్రత్యేక హోదా, బుందేలఖండ్ తరహా ప్యాకేజీ సాధించగలరా అన్నారు. ఈ మూడు పార్టీలు భారతీయ జనతా పార్టీకి తోక పార్టీల లాగా మారాయని బిజెపిని ఎదిరించడానికి మూడు పార్టీలు భయపడుతున్నాయని ఎద్దేవా చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే రాష్ట్రానికి ప్రత్యేకహోదాతో పాటు పోలవరం పూర్తి బుందేలఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ రాష్ట్ర అభివృద్ధికి కావలసిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పనకు నిధుల మంజూరుకు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని దీన్ని ప్రజలు గుర్తించుకుని కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రానికి ఎనలేని సేవ చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం కల్పించినట్లయితే రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో పిసిసి మెంబర్ పోటుగారి భాస్కర్ టిక్కీ రాయల్, నేతలు నటరాజ, ఢిల్లీ జయరామ్, రాజారాంరెడ్డి, రెడ్డి ప్రసాద్, చంద్రబాబు, సుబ్రహ్మణ్యం శర్మ, గోవర్ధన్ రెడ్డి పలువురు నేతలు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి పాలనా వికేంద్రీకరణే మార్గం

పాలనా వికేంద్రీకరణ మద్దతుపై మాట్లాడుతున్న మండల కన్వీనర్ తులసీరామ్ యాదవ్

ప్రజాశక్తి-పాలసముద్రం: రాష్ట్రాభివృద్ధికి పాలనా వికేంద్రీకరణే మార్గమని జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ తెలిపారు. ఆదివారం మండల కన్వీనర్ ఎస్.తులసిరాం ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఒక్క రాజధాని వద్దు.. మూడు రాజధానుల ముద్దు అంటూ నినాదాలు చేపట్టారు. మండల కన్వీనర్ తులసి యాదవ్ మాట్లాడుతూ గత పాలకులు చేసిన తప్పులు ఇప్పుడు జరగకుండా ఉండదని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజధాని హైదరాబాదుని అభివృద్ధి చేశారని, రాష్ట్రం విడిపోతే సమాధానం చెప్పని నాధుడే లేడని అందుకోసమే మూడు రాజుధానులను ఏర్పాటు చేయాలంటున్నారని తెలిపారు. మూడు రాజధానుల వల్ల మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, ఒక్క రాజధాని వల్ల ఒక్క ప్రాంతమే అభివృద్ధి సాధిస్తుందన్నారు. రాష్ట్రంలో పతనమైన టిడిపి తమ ఉనికిని కాపాడుకోవడానికి రియల్ ఎస్టేట్ ఏజెంట్లతో ఫేక్ యాత్రలను తిప్పికొట్టేందుకు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజల సిద్ధంగా ఉన్నారు. అమరావతితో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమలో సైతం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులను ప్రతిపాదించారన్నారు. వికేంద్రీకరణతోనే రాష్ట్రానికి పూర్వవైభవం లభిస్తుందని రామకృష్ణ కమిటీ సిఫార్సును నాడు చంద్రబాబు నాయుడు పక్కన పెడితే, నేడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా ఛైర్మన్ పోలయ్య, సర్పంచ్, మహేష్ బాబు, అయ్యప్ప, నాయకులు సుబ్రహ్మణ్య రెడ్డి, చంద్రశేఖర్ రాజు, కుట్టి, రవి రెడ్డి, ఆనందం, ప్రకాష్, వరదరాజు గోపాల్ రవిచంద్రన్, అరుణ్, గోపి, పాల్గొన్నారు.

బాలకృష్ణ నాయుడు సేవలు ప్రశంసనీయం

బాలక్రిష్ణమనాయుడు ఫోటోకి నివాళులు అర్పిస్తున్న దగ్గుపాటి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ పెద్ద కుమార్తె కుమారుడు గారపాటి శ్రీనివాస్

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: చిత్తూరు మాజీ మున్సిపల్ ఛైర్మన్ బాలకృష్ణ నాయుడు సేవలు ప్రశంసనీయమని బిజెపి వామపక్ష కాంగ్రెస్ టిడిపి నేతలు అన్నారు. మండల పరిధిలోని వీరక నెల్లూరు పంచాయతీ అక్కదేవతల కండ్రిగకు చెందిన ముప్పిరి బాలకృష్ణ నాయుడు సేవలు ప్రశంసనీయమని మాజీ మంత్రి దగ్గుపాటి వెంకటేశ్వర రావు, సిపిఐఎం కార్యదర్శి నారాయణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డిలు అన్నారు. ఆదివారం అక్కదేవతల కండ్రిగలో జరిగిన సంతాపసభ కార్యక్రమం లో వీరు పాల్గొని బాలకృష్ణ నాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈయన కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మున్సిపల్ ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా, సహకార చక్కెర ఫ్యాక్టరీ డైరెక్టర్‌గా, ప్రింటింగ్ ప్రెస్ ఛైర్మన్‌గా పలు పదవులను చేపట్టారన్నారు. అయితే స్వగ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం సొంత భూములను సైతం ప్రభుత్వానికి అందజేసి విద్యాభివృద్ధికి ఆయన కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, కర్ణాటక మాజీ స్పీకర్ రమేష్ కుమార్, నగిరి టిడిపి ఇన్‌ఛార్జి గాలి భాను ప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు, టిడిపి నేతలు చంద్ర ప్రకాష్, బాలాజీ నాయుడు, స్వామిదాస్, వెంకటేష్, వైకాపా నేతలు వేల్కూరు బాబురెడ్డి, దామోదరంలతోపాటు టిడిపి వైకాపా కాంగ్రెస్ వామపక్ష నేతలు భారీ ఎత్తున పాల్గొని బాలకృష్ణ నాయుడు కుమారుడు కేశవ ప్రసాద్ సునీల్, అనిల్ , మనవడు అభిషేక్ నాయుడులతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవాటు చేసుకోవాలి

తహశీల్దార్ వై.చిట్టిబాబు

తహశీల్దార్ చిట్టి బాబుకు సన్మానం చేస్తున్న 184 గొల్లపల్లి గ్రామస్తులు

ప్రజాశక్తి -యాదమరి: ప్రతి ఒక్కరూ సేవాభావం అలవాటు చేసుకోవాలని తహశీల్దార్ వై.చిట్టిబాబు అన్నారు. ఆదివారం 184 గొల్లపల్లి గ్రామంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదమరి తహశీల్దార్ చిట్టిబాబును గ్రామస్తులు ఆహ్వానించారు. చర్చిలో నూతనంగా నిర్మించిన ఆర్చిను తహశీల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి మాట్లాడుతూ చిన్న, పెద్ద అందరూ కలిసిమెలిసి ముందస్తు క్రిస్మస్ సంబరాలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. గ్రామంలో కులమతాలు విడనాడి అన్ని మతాలు, కులాలు, వ్యక్తులు సోదరి భావంతో మెలగాలన్నారు. ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయ సహకారాలు సహాయగుణం అలవరుచు కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లతో సన్మార్గంలో జీవితాన్ని కొనసాగించే వారికి దేవుడు ఎప్పుడు తోడుంటారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటినుండే కుటుంబంలో క్రమశిక్షణతో కూడిన చదువును అందించినట్లయితే వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు, విద్య, వినయం, క్రమశిక్షణ, దోహదపడుతుందన్నారు. నిరుపేద విద్యార్థులకు విద్యనందించేందుకు తన వంతు సహాయ సహకారాలు వ్యక్తిగతంగా అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అనంతరం గ్రామస్తులు తహశీల్దార్ చిట్టిబాబును పూలమాల, దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 184 గ్రామ సర్పంచ్ పరంధామ గౌడు, సిఎస్ఐ చిన్నంపల్లి కార్యదర్శి కోనపల్లి మనోహర్ కోశాధికారి రాజశేఖర్, ఉపదేశకులు బాబు, జ్యోతి, చెల్లయ్య, డేవిడ్ కనకరాజు, జ్ఞాన ప్రకాష్, గ్రామస్తులు మురుగేష్ నాగయ్య , ఆర్చి వితరణ కుటుంబ సభ్యులు దొరబాబు ఫ్యామిలీ, గ్రామస్తులు, పాల్గొన్నారు.

నేడు మండల మీట్

ప్రజాశక్తి -ఎస్ఆర్‌పురం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు మండల మీట్ నిర్వహించినట్లు ఎంపీడీవో కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సరిత అధ్యక్షతన నిర్వహించబడునని, ఈ సమావేశానికి జెడ్పిటిసి సభ్యులు, కో -ఆప్షన్ మెంబర్, ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు తప్పక హాజరు కావాలని అన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి-సోమల : మండల కేంద్రమైన సదుం గార్గేయ నది ఒడ్డున వెలసిన ఆంజనేయస్వామి విగ్రహానికి ఆదివారం ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆంజనేయ స్వామికి ఉదయం ప్రత్యేక అలంకరణ చేసి ఆకు పూజ నిర్వహించారు. అనంతరం అభిషేకం చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యూలర్ చేయాలి

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యూలర్ చేయాలని సమానపనికి వేతనం ఇవ్వాలని సమాన గౌరవం సాధనకు కార్యదక్షులై కలిసి రావాలని కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లా కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం-(475) పిలుపునిచ్చింది. ఆదివారం కాంట్రాక్ట్ అద్దాలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.సాయికిరణ్, జె.శ్రీనివాసులురెడ్డిలు మాట్లాడుతూ 'అధ్యాపకుల సర్వీసు క్రమ బద్ధీకరణలో' జరుగుతున్న విషయాలపై చర్చించి ప్రాథమికసభ్యులకు అవగాహన కల్పించారు. ఉమ్మడి ఆంధ్రపదేశ్ నియమించ బడ్డ అధ్యాపకులు రాష్ట్రవిభజన తర్వాత ఒకరికి మరొకరికి ఒక విధంగా మరోవిధంగా జరుగుతున్న విషయాలను సానుకూలంగా ప్రభుత్వ దష్టికి తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యంతో ఈనెల 27వ తేదీన విజయవాడలో జరగబోయే రాష్ట్ర సదస్సుకు ప్రతిఒక అధ్యాపకుడు హజరై సదస్సును జయప్రదం చేయడం ద్వారా ప్రభుత్వ దష్టికి తమ ఆవేదన తెలిపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, సుధాకర్, కోశాధికారి బి.వెంకటయ్య, జాయిర్‌సెక్రటరీ రంజిత్ కుమార్, ఈశ్వరయ్య, మహిళ కార్యదర్శులు సుగుణ, సభ్యులు పాల్గొన్నారు.

డివిజన్ ప్రధాన కార్యదర్శిగా భాస్కర్



ప్రజాశక్తి- బిఎన్‌కండ్రిగ: సూళ్లూరుపేట వీఆర్వో డివిజన్ ఎన్నికలు ఆదివారం నాయుడుపేట తహశీల్దార్ కార్యాలయంలో జరిగాయి. ఈ ఎన్నికలలో బిఎన్‌కండ్రిగ మండలానికి చెందిన భాస్కర్ సూళ్లూరుపేట డివిజన్ విఆర్వోల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలలో వీఆర్వో అధ్యక్షుడిగా కే.రామకృష్ణయ్య ఉపాధ్యక్షుడిగారావు, ప్రధాన కార్యదర్శిగా టి.భాస్కర్, కార్యదర్శిగా బి.సుధాకర్, కోశాధికారిగా శివకుమార్ ఎన్నికయ్యారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హేమ శేఖర్, గాయపడ్డ అయ్యప్ప

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం: ద్విచక్రవాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన మండలంలో జరిగింది. ఎస్ఐ షేక్షావలి కథనం మేరకు వివరాలు ఇలా... ఎస్ఆర్‌పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ కొత్తపల్లిమిట్ట చిత్తూరు -పుత్తూరు జాతీయ రహదారిపై వెదురుకుప్పం మండలం కొత్తపల్లి మిట్ట వద్ద ఆదివారం రాత్రి 7:30 సమయంలో వెదురుకుప్పం మండలం లోని మారేపల్లి గ్రామానికి చెందిన కాలయ్య కుమారుడు హేమ శేఖర్(22), అదే మండలం చింతలగుంటకు చెందిన దేవయ్య కుమారుడు అయ్యప్ప(22)తో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. తమ బంధువులకి యాక్సిడెంట్ జరగడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వారిని చూడడానికి చిత్తూరుకు వెళుతుండగా కొత్తపల్లి మిట్ట బాలుర హాస్టల్ సమీపంలో ఎదురుగా బెంగళూరు నుండి పుత్తూరుకు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో హేమశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన అయ్యప్ప 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఆర్ పురం ఎస్ఐ షేక్షావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

రెండు టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

వాహనంతో సహా బియ్యాన్ని సీజ్ చేసి తీసుకొస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి -పాలసముద్రం: మండలంలోని టీవీఎన్ఆర్‌పురం నుంచి రేషన్ బియ్యాన్ని గంగాధర్ నెల్లూరు మండలం, మొక్కల్తూరు గ్రామానికి చెందిన చిన్నదొరైకుమారుడు, శివ ప్రసాద్ శనివారం రాత్రి అక్రమంగా బొలెరో వాహనంలో బియ్యం తరలిస్తుండగా, అక్కడ గ్రామస్తులు తహశీల్దార్ బాబుకు ఫిర్యాదు చేశారు. దీంతో తహశీల్దార్ రంగాపురం క్రాస్ వద్ద తమ సిబ్బందితో మాటు వేశారు. బియ్యం తరలించే వాహనం రావడంతో దానిని పట్టుకుని పాలసముద్రం పోలీసులకు, బియ్యాన్ని, వాహనాన్ని డ్రైవర్‌ని అప్పగించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి బియ్యం తరలిస్తున్న శివప్రసాద్‌ను రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో కిషోర్, వీఆర్వో శంకర్, రమేష్ నాయుడు, రమణయ్య పాల్గొన్నారు. ఇలా బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. మండలంలోని చౌక దుకాణాల ద్వారా ప్రజలకు ఇచ్చే బియ్యాన్ని కొందరు వ్యాపారులు కిలో ఆరు నుంచి ఏడు రూపాయలు చొప్పున కొనుగోలు చేసి, వాటిని వ్యాపారులు అడ్డదారుల్లో పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారు. బియ్యం అక్రమ రవాణా గురించి పోలీసులకు తెలిసినా వారు మామూళ్ల మత్తులో జోగుతూ వీటి గురించి పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. దీనికి నిదర్శనమే ప్రస్తుతం పట్టుబడిన రెండు టన్నుల బియ్యం.

1200 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం

సారా తయారీ అమ్మకం చట్టరీత్యా నేరం :ఎస్ఐ మారుతి

సారా తయారీ కోసం ఉపయోగిస్తున్న డ్రమ్ములు ఇతర సామాగ్రిని చూపుతున్న దృశ్యం

ప్రజాశక్తి-సోమల : సదుం మండలం బూరగమంద పంచాయతీ అటవీ ప్రాంతంలో సదుం పోలీసు సిబ్బంది ఎస్ఐ మారుతి విస్తృత తనిఖీలు నిర్వహించారు. నాటుసారా తయారీ కోసం ప్లాస్టిక్ డ్రమ్ములలో సిద్ధంగా ఉంచిన 1200 లీటర్ల నాటు సారా ఊటను గుర్తించి అక్కడే ధ్వంసం చేశారు. అలాగే తయారీ కోసం వాడిన వస్తువులను ధ్వంసం చేసినట్టు ఎస్ఐ తెలిపారు. మండలంలో ఎవరైనా నాటు సారా తయారు చేయడం, సారా అమ్మకం చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.

ప్రజాపోరాటాల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు హరినాథ్ రెడ్డి

ప్రజాశక్తి- తిరుపతిసిటి: రాష్ట్రంలో అధికారపార్టీ నాయకులు వ్యక్తిగత కక్షలతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే పద్ధతి మానుకొని రాజకీయ దష్టితో మెలగాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు పి.హరినాథ్‌రెడ్డి సూచించారు. ఆదివారం సత్యవేడు నియోజకవర్గం సమితి సమావేశం వరదయ్యపాలెం మండల కేంద్రంలో ఓప్రైవేట్ హాల్‌లో చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివద్ధి పూర్తిగా దెబ్బతిన్నదని, అందుకు అవసరమైన ప్రత్యామ్నాయ మార్గాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూడకుండా ప్రతి పక్ష పార్టీ నేతలను టార్గెట్ చేస్తూ మంత్రుల దగ్గర మాట్లాడించడం మంచిది కాదన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంకు నిధులు, ప్రత్యేక హోదా కోసం కలిసి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే సీపీఐ పార్టీ ఈనెల 26న ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే డిసెంబర్ 5న టిడ్కో ఇళ్లు పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు, డిసెంబర్ 12 నుంచి కడప ఉక్కు పరిశ్రమ కోసం పాదయాత్ర జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, నియోజకవర్గ కార్యదర్శి ఎ.చిన్నిరాజ్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తిరవి, చంద్రబాబు, సిద్ధులయ్య, తరుణ్, కత్తి ధర్మయ్య, చింతా రవి, కష్ణమూర్తి, చంద్ర, మురళి, నాగార్జున, చంద్రమ్మ పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX ADDL. DISTRICT JUDGE : : CHITTOOR
I.A. No. 6 of 2022
O.S. No. 21 of 2017
Navamani and another
...Plaintiffs/Petitioners
Vs
Rukmini and others
...Defendants/Respondents
Notice to Respondent No.31 (Proposed Party)
D. Bhaskar
S/o Late Devarajulu Naicker, aged about 52 years, Hindu, Business, resident of #4-283, Kongareddypalli, Chittoor.
Take notice that the above I.A.in the above suit is posted for your appearance to 24-11-2022 before the learned IX Additional District Judge, Chittoor. Please appear before the said court on 24-11-2022 at 10.30 a.m. either in person or through an advocate and file your objections if any. Otherwise the matter will be decided ex-parte.
SRI. K. P. KUMARASWAMY
Advocate for the plaintiff